పత్రికాప్రకటన కాకినాడ, 1.8.2018

జిల్లాలో రైతులు 2018-19 ఖరీఫ్ సీజన్‌లో పండించే ధాన్యానికి మద్దతు ధర కల్పించేందుకు అవసరమైన ముందస్తు కార్యాచరణతో సమాయత్తం కావాలని జాయింట్ కలెక్టర్ ఎ.మల్లికార్జున అధికారులను ఆదేశించారు.

బుధవారం సాయంత్రం కలెక్టరేట్ కోర్టు హాలులో జిల్లా ప్రొక్యూర్‌మెంట్ కమిటీ సమావేశం జాయింట్ కలెక్టర్ ఎ.మల్లికార్జున అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018-19 ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో 2.29 లక్షల హెక్టార్లలో రైతులు వరిసాగు చేపడుతున్నారని, మొత్తం 13.78 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనా కాగా ఇందులో 30 శాతం విత్తనాలు, స్వీయ ఆహార అవసరాలకు పోను సుమారు 9.40 లక్షల మెట్రిక్ టన్నులు వచ్చే అక్టోబరు మాసాంతానికి మార్కెట్‌కు రానున్నయన్నారు. 2018-19 ఖరీఫ్ సీజనకు ప్రభుత్వం గ్రేడ్-ఏ రకానికి క్వింటాలుకు 1,770/- ( 75 కేజీలకు1327-50), సాధారణ రకాలకు క్వింటాలుకు 1,750/- (75 కేజిలకు 1,312-50) మద్ధతు ధరలుగా నిర్ణయించిందని, జిల్లాలో ప్రతి రైతు ఉత్పత్తికి ఈ మద్దతు ధర పొందేందుకు అధికారులు అవసరమైన అన్ని ముందసు చర్యలు సమగ్రమంగా చేపట్టాలని ఆయన కోరారు. గత సీజనులో డిఆర్‌డిఏ, సహకార శాఖ, డిసిఎంఎస్ ల ద్వారా 287 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసామని, పెరిగిన దిగుబడి అంచనాల కనుగుణంగా కేంద్రాల సంఖ్యను పెం సూచించారు. అన్ని కొనుగోలు కేంద్రాలలో గోనె సంచులు, లావాదేవీల నమోదు రిజిష్టర్లు, ప్రింటర్, స్కానర్, యుపిఎస్‌లతో కంప్యూట తప్పని సరిగా ఉండాలని, కొనుగోళ్ల స్థాయి ననుసరించి అవసరమైన సంఖ్యలో టార్పాలిన్‌లు, ధాన్యం తూర్పారబెట్టె, శుద్ధి చేసే యంత్రాలు, తేమ నిర్ధారణ, తూకం పరికరాలు తదితర సామాగ్రి తప్పని సరిగా ఉండాలని, వాటి వినియోగంపై కేంద్రాల నిర్వహక ఏజెన్సీల సభ్యులకు తగు శిక్షణ కల్పించాలని సివిల్ సప్లయిస్ డియంను ఆదేశించారు. అన్ని కేంద్రాలలో మద్దతు ధర, నాణ్యతా ప్రమాణాలు తదితర సమాచారాన్ని ప్రదర్శించాలని, ఈ సమాచారంతో కరపత్రాలు రైతులకు పంచాలని సూచించారు. అలాగే కొనుగోలు కేంద్రాలు ఎక్కడెక్కడ ఉన్నదీ తెలిపే వివరాలు అన్ని ప్రధాన రహదార్లలో బోర్డులపై ప్రదర్శంచాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల కార్యకలాపాల పర్యవేక్షణకు జాయింట్ కస్టోడియన్‌లను నియమించాలని డిఎస్ఓకు సూచించారు. రైతుల కళ్లాల వద్దే కొనుగోళ్లు జరిపేందుకు వీలుగా 235 ట్యాబ్‌లను ఏజెన్సీలకు అందజేయనున్నామని, వీటి వాడకంపై సమగ్ర అవగాహన కల్పించాలన్నారు. రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కస్టమ్ మిల్లింగ్ నిర్వహించేందుకు గత సీజనులో క్రమశిక్షణతో నిబంధనలు పాటించిన రైసు మిల్లులను మాత్రమే ఎంపిక చేయాలన్నారు. అలాగే కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిల్వ చేసేందుకు కేంద్ర, రాష్ట్ర గిడ్డంగుల విభాగాల వద్ద స్టోరేజిని సిద్దంచేయాలన్నారు.

ఈ సమావేశంలో డియం, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ఈ.ఎన్.జయరామ్, డిఎస్ఓ పి.ప్రసాదరావు, వ్యవసాయ శాఖ జేడి కెఎస్‌వి ప్రసాదరావు, డిసిఓ డి.పాండురంగారావు, డిసిఎంఎస్ సిఈఓ కె.ఎస్.ప్రసాదమూర్తి, ఎఫ్‌సిఐ అధికారి కామేశ్వరరావు, డిఆర్‌డిఏ సూపరింటెండెంట్ పి.వరలక్ష్మి, సిడబ్ల్యూసి, ఎస్‌డబ్ల్యూసి అధికారులు పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ).